క్లుప్తంగా

అక్రమ నిర్మాణం కూల్చివేత



కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ పరిధి 11వ డివిజన్‌లోని కృష్ణానగర్‌లో తాగు నీటి పైప్‌లైన్‌పై అక్రమంగా నిర్మించిన గోడను టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు శుక్రవారం కూల్చివేశారు. ఫైవింక్లయిన్ రోడ్‌లో అక్రమం గా నిర్మాణం జరుగుతున్న విషయంపై ఫిర్యాదు రావడంతో కమిషనర్ ఆదేశాల మేరకు కూల్చివేసినట్లు టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారి తిరుపతమ్మ, జూనియర్ అసిస్టెంట్ శంకర్ తెలిపారు.

బీఆర్ఎస్‌తోనే సంక్షేమం



ప్రచారం చేస్తున్న ఎంపీపీ రమాదేవి

జూలపల్లి: రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం, ప్రజా సంక్షేమం, పథకాలు అమలు కావాలంటే బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ రమాదేవి కోరారు. మండలంలోని కుమ్మరికుంట ఆబాది గొల్లపల్లె, పెద్దాపూర్ గ్రామాల్లో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వెళ్లిన ఎంపీపీకి గొల్లపల్లెలో మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ప్రచారంలో సర్పంచ్ సంతోష్ రావు, ఎంపీటీసీ మల్లేశయాదవ్, గంగయ్య, శ్రీనివాస్, కుంట రాజేశ్వర్ రెడ్డి, శ్రీధర్, రాంగోపాల్‌రెడ్డి, తొగరు శ్రీనివాస్, అంజయ్య ఉన్నారు.

కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దు

సుల్తానాబాద్: కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత అన్నారు. పట్టణంలోని ఆరో వార్డులో శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని రకాల అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి మళ్లీ పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి, నాయకులు పసిడ్ల సంపత్, తిప్పారపు దయాకర్, ఆరెపల్లి రాకేశ్ పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి



చెక్కు అందజేస్తున్న తహసీల్దార్ యాకన్న

ఓదెల: ప్రభుత్వం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి ఆడబిడ్డలకు వరంలాంటిదని తహసీల్దార్ యాకన్న అన్నారు. ఓదెల తహసీల్ కార్యాలయంలో శుక్రవారం 19మందికి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అనిల్‌కుమార్, ఆర్ఐ బండ రాజేందర్ పాల్గొన్నారు.

సైనికులకు సన్మానం



సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీధర్‌రావు

సుల్తానాబాద్: భారత సైన్యంలో ఎంపికై శిక్షణ పూర్తి చేసుకుని వచ్చిన సందర్భంగా సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వారిని సన్మానించారు. పూర్వ విద్యార్థులైన బండ శశి కుమార్, మానుపాటి వంశీ, కొల్లూరు అజయ్, ఈర్ల అభినయ్‌ను అభినందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సీహెచ్ ప్రభాకర్, సీనియర్ అధ్యాపకులు మహారాజ్, లైబ్రేరియన్ హేమలత, అధ్యాపకులు పాల్గొన్నారు.

ముందస్తు శరన్నవరాత్రి ఉత్సవాలు



గోదావరిఖనిటౌన్: పట్టణంలోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో శరన్నవరాత్రి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల వేషధారణ అందరినీ ఆకట్టుకున్నాయి. బతుకమ్మతో చిన్నారులు ఆడిపాడారు. ప్రిన్సిపాల్ గాలి సునీత, ఉపాధ్యాయులు అరుణ, అనిత, సుష్మిత పాల్గొన్నారు.



గోదావరిఖని కిడ్స్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



ధర్మారం: సాయిమణికంఠ హైస్కూల్‌లో..



రామగుండం: అంగన్‌వాడీ కేంద్రంలో..



సుల్తానాబాద్‌లో..



గోదావరిఖనిటౌన్: పీజీ విద్యార్థినులు



పాలకుర్తి: పుట్నూర్‌లోని గ్లోబల్ స్కూల్‌లో..



రామగిరి: కోలాటం ఆడుతున్న విద్యార్థులు, టీచర్లు

ముందస్తు బతుకమ్మ వేడుకలు

బతుకునిచ్చే పండుగ, ఆడపడుచుల పండుగ బతుకమ్మ సంబరాలు మొదలయ్యాయి. ఎంగిలి పూల బతుకమ్మ మొదలు సద్దుల బతుకమ్మతో గౌరీ దేవతను పూజించి అనంతరం నిమజ్జనం చేసే ఈ పండుగ ప్రాధాన్యం ఎంతో గొప్పది. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పవర్‌హౌజ్ కాలనీలోని త్రిపుర సుందరి కిడ్స్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించారు. - సాక్షి ఫొటోగ్రాఫర్, పెద్దపల్లి

పాలకుర్తి: బసంత్‌నగర్‌లోని ఆలీవర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల, పుట్నూర్ గ్లోబల్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని పాఠశాలల్లో ముందస్తుగా బతుకమ్మ ఆడారు.

రామగిరి: మండలంలోని కల్వచర్ల కృష్ణవేణి పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు కోలాటం ఆడారు.

ధర్మారం: మండల కేంద్రంలోని సాయిమణికంఠ హైస్కూల్‌లో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్ గ్రామ ఆదర్శ (మోడల్) అంగన్‌వాడీ కేంద్రంలో ముందస్తు బతుకమ్మ నిర్వహించారు.

గోదావరిఖనిటౌన్: పట్టణంలోని యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రమాకాంత్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వై.ప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి మండలం రాగినేడు, కుర్మపల్లి గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. సర్పంచ్ రేవతి, నాయకులు కుమారస్వామి, ఇనుగాల అనంతరెడ్డి, బాపయ్య, లింగయ్య, మల్లయ్య, తిరుపతి, లక్ష్మీరాజం ఉన్నారు. తమ సంఘ భవనానికి స్థలం కేటాయించిన ఎమ్మెల్యేను మున్నూరుకాపు సంఘం నాయకులు సత్కరించారు.

మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రచారం..

పట్టణంలోని ప్రధాన కూరగాయల మార్కెట్‌తో పాటు పలు వార్డుల్లో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. నాయకులు మొబిన్, కృష్ణమూర్తి, స్వామి ఉన్నారు.

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బైరి రవిగౌడ్



బైరి రవిని సన్మానిస్తున్న విజయరమణారావు

ఓదెల: కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని కొలనూర్ గ్రామానికి చెందిన బైరి రవీందర్‌గౌడ్ ఎన్నికైనట్లు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు శుక్రవారం తెలిపారు. తన నియామకానికి కృషిచేసిన ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే విజయరమణరావు, జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్‌కు బైరి రవి కృతజ్ఞతలు తెలిపారు.

మార్కెట్లో ఎంగిలిపూల బతుకమ్మ సందడి





పూలు కొనుగోలు చేస్తున్న మహిళలు

కాల్వశ్రీరాంపూర్: ఎంగిలిపూల బతుకమ్మ పండుగతో శనివారం బతుకమ్మ సంబరాలు ప్రారంభం కానున్నాయి. మహిళలు ఒకరోజు ముందే మార్కెట్లో బతుకమ్మ పూలు కొనుగోలు చేస్తూ సందడి చేశారు. బంతిపూలు, గునుగుపూలు, చేమంతి, గులాబీ, తంగేడు, గుమ్మడి పూలు సేకరించారు.

'శ్రీవాణి' విద్యార్థికి అభినందన



జ్యోత్స్నను అభినందిస్తున్న డైరెక్టర్ సుష్మ

సుల్తానాబాద్: సుల్తానాబాద్‌లోని శ్రీవాణి డిగ్రీ కళాశాల డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్న ఒజ్జ జ్యోత్స్న ప్రి రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపునకు ఎంపికై నట్లు కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ తెలిపారు. కళాశాలలో శుక్రవారం జ్యోత్స్న అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, అధ్యాపకులు బాలసాని శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రావణ్ ఉన్నారు.



భూగర్భ వంతెన.. బురదమయం

రామగుండం: పట్టణంలోని రైల్వేగేట్ ప్రాంతంలో నిర్మించిన భూగర్భ వంతెన పరిసరాలు డ్రైనేజీ నీటితో నిండిపోతున్నాయి. ఇరువైపులా కాలనీల నుంచి వచ్చే డ్రైనేజీ నీరు వంతెన ప్రదేశానికి చేరుతోంది. దీంతో దుర్గంధం వ్యాపిస్తోంది. సంబంధిత బల్దియా అధికారులు స్పందించి డ్రైనేజీ నీరు చేరకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

గోడరాతల తొలగింపు



బొంపల్లిలో రాతలను చెరిపేస్తున్న సిబ్బంది

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలంలోని పలు గ్రామాల్లో గోడలపై రాజకీయ పార్టీల నాయకులకు సంబంధించిన రాతలను ఆయా పంచాయతీల సిబ్బంది తొలగిస్తున్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన కారణంగా ఫ్లెక్సీలు, బ్యానర్లను తొలగిస్తున్నట్లు ఎంపీవో సుదర్శన్ తెలిపారు.

సంక్షిప్త వార్తలు

✦ నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు కాచాపూర్, తేలుకుంట, విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని అసిస్టెంట్ ఇంజినీర్ (ఆపరేషన్) ఎస్.అశోక్ తెలిపారు. ఉపకేంద్రాల్లో మరమ్మతు పనుల దృష్ట్యా ఉదయం 9.30 నుంచి 12.30 వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

✦ ఎలిగేడు మండలంలో..

ఎలిగేడు: మండలంలోని లోకపేట, ఎలిగేడు సబ్‌స్టేషన్లలో నెలవారీ మరమ్మతు పనులు ఉన్నందున శనివారం ఆయా సబ్‌స్టేషన్‌ల పరిధిలోని అన్ని గ్రామాలకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ సంపత్‌రెడ్డి తెలిపారు.

✦ మైనార్టీ రెసిడెన్షియల్ కాలేజీలో టాలెంట్ టెస్ట్

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లోని మైనార్టీ రెసిడెన్షియల్ కాలేజీ విద్యార్థులకు శుక్రవారం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. విజేతలకు నవంబర్ 2న గోదావరిఖనిలో బహుమతుల ప్రదానం ఉంటుందని గర్ల్స్ ఇస్లామీ ఆర్గనైజేషన్ సెక్రటరీ అదియాషుగిస్తా తెలిపారు. ప్రిన్సిపాల్ అస్మా జబీన్, ఖతీజతుల్ కుబ్రా ఉన్నారు.

✦ కాంగ్రెస్ యూత్ మండల ఉపాధ్యక్షుడిగా రత్నాకర్

ముత్తారం: కాంగ్రెస్ యూత్ మండల ఉపాధ్యక్షుడిగా మండలంలోని పారుపల్లికి చెందిన బోడ రత్నాకర్‌ను నియమించినట్లు మండల యూత్ అధ్యక్షుడు బియ్యాని శివకుమార్ తెలిపారు. నియామక పత్రాన్ని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అందచేసినట్లు ఆయన చెప్పారు. శ్రీధర్‌బాబు గెలుపు కోసం కృషి చేస్తానని రత్నాకర్ అన్నారు.

ఫొటోగ్రాఫర్ కుటుంబానికి చేయూత



నగదు అందజేస్తున్న ఫొటోగ్రాఫర్స్

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ ఉట్కూరి రమేశ్ అకాల మరణం చెందాడు. కాగా జిల్లా, మండల ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.1.69లక్షలు కుటుంబసభ్యులకు అందించారు. జిల్లా అధ్యక్షుడు రెడ్డి భాస్కర్, ప్రధాన కార్యదర్శి పోగుల విజయ్, కోశాధికారి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ఎల్లరాజు, గౌరవ సలహాదారులు కుర్మ రమేశ్, ఆర్గనైజర్ సంపత్, కోశాధికారి తిరుపతి, ఫొటోగ్రాఫర్లు రాజేశ్, రామకృష్ణ, సంజీవ్ పాల్గొన్నారు.

విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి



మాట్లాడుతున్న ఆర్డీవో హనుమనాయక్

మంథని: నోడల్ అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని మంథని ఆర్డీవో హనుమనాయక్ సూచించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం నోడల్ అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఉన్నత అధికారుల ఆదేశాలు పాటిస్తూ రోజువారి నివేదికలు సమర్పించల్సిందిగా ఆదేశించినారు. సమావేశంలో డీఏవో తూము రవీందర్, తహసీల్దార్లు రాజయ్య, మోహన్‌రెడ్డి, రాంచందర్ రావు, శ్రీనివాస్, శ్రీనివాసులు, నాగరాజు, హేమ, లక్ష్మీరాజయ్య నాయబ్ తహసీల్దార్లు సంతోష్ సింగ్, ఉదయ్‌కుమార్, కోటేశ్వర్‌రావు, రాకేశ్, సందీప్, మున్సిపల్ కమిషనర్ సతీశ్, డీఎల్‌వో రాంబాబు, మంథని ఫైర్ ఆఫీసర్ సదానందం ఉన్నారు.

హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న విజయరమణారావు

సుల్తానాబాద్/సుల్తానాబాద్‌రూరల్ : హామీల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని మాజీ ఎమ్మెల్యే, పీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు ఆరోపించారు. పట్టణంలోని సుగ్లాంపల్లి, మండలంలోని చిన్నకల్వలలో శుక్రవారం పలువురు కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ఓట్లు అడగడానికి వచ్చిన నాయకులను నిలదీయాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ఆరు సూత్రాల పథకం అధికారంలోకి రాగానే అమలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. చిన్నకల్వలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు కాల్వల రాములు, అంబేడ్కర్ కమిటీ సభ్యులు, కళాకారుల సంఘానికి చెందిన గడ్డం శంకరయ్య కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో అంతటి అన్నయ్యగౌడ్, మినుపాల ప్రకాష్‌రావు, చిలుక సతీశ్, సాయిరి మహేందర్, బిరుదు కృష్ణ, పన్నాల రాములు, ఎరుకొండ తిరుపతి, మామిడి లింగయ్య, కాల్వల శంకర్, బండి ఎల్లయ్య, గుర్రం అజయ్ పాల్గొన్నారు.

పెద్దపల్లిలో కాంగ్రెస్‌కు ప్రజాదరణ

ఓదెల: పెద్దపల్లిలో కాంగ్రెస్‌కు ప్రజాదరణ పెరుగుతుందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు. మండలంలోని మడకలో శుక్రవారం గడపగడపకూ కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం జరిగింది. అదే గ్రామానికి చెందిన జలపతిరెడ్డి, పేరవేని పెద్దసమ్మయ్య కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆవుల ముక్తేశ్వర్, మాజీ సర్పంచ్ పుప్పాల శంకర్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవిగౌడ్, నాయకులు మ్యాడగోని మల్లేశంగౌడ్, రెడ్డి రజనీకాంత్, చొప్పరి రాజయ్య, తిరుపతిరెడ్డి, సాగర్‌రెడ్డి, అరుణ్, అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

ఎలిగేడు: జూలపల్లి మండలం చీమలపేటకు గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, ఎలిగేడు మండలం శివపల్లిలోని మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు స్వగృహంలో శుక్రవారం ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ అర్షనపల్లి వెంకటేశ్వర్‌రావు, ఉపసర్పంచ్ కోరుకంటి వెంకటేశ్వర్‌రావు, నాయకులు దుగ్యాల సంతోష్‌రావు, చింతకుంట మనోహర్ రావు, వెంకటేశ్‌గౌడ్, తొంటి మధుకర్, తొంటి బీరయ్య, మీసీ శేఖర్, దాసరగొండ గణేశ్, వెంగళ శంకర్, తొంటి సతీశ్, తొంటి మధు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీతోనే బహుజనులకు రాజ్యాధికారం



ఓటు అభ్యర్థిస్తున్న దాసరి ఉష

జూలపల్లి: రాష్ట్రంలో బహుజన రాజ్యం రావాలంటే బీఎస్పీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పెద్దపల్లి నియోజకవర్గ అభ్యర్థి దాసరి ఉష కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం పార్టీ నాయకులు, మహిళలతో కలసి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మహిళలకు బొట్టు పెడుతూ, ఏనుగు గుర్తులను పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడారు. రానున్న రోజుల్లో బీఎస్పీదే అధికారమని, ప్రతిఒక్కరూ బీఎస్పీకి ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు సీపెల్లి కొమురయ్య, ఇన్‌చార్జి అఖిల, కోశాధికారి అన్వర్, రాజేశం, రాజిరెడ్డి, శ్రీనివాస్, మల్లేశం, చంద్రశేఖర్, పాటకుల మహేశ్ పాల్గొన్నారు.

కదంబాపూర్‌లో ప్రచారం..

సుల్తానాబాద్‌రూరల్: బీఎస్పీతో అందరికీ సామాజిక న్యాయం జరుగుతుందని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష అన్నారు. సుల్తానాబాద్ మండలం కదంబాపూర్‌లో శుక్రవారం వివిధ పార్టీలకు చెందిన వారు పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. అంతకుముందు బీఎస్పీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగా వారిని అభినందించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్, కోశాధికారి ఎండీ రియాజ్, మండల ఉపాధ్యక్షుడు నర్సయ్య, నాయకులు పాల్గొన్నారు.

బీఎస్పీలో చేరిక

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని గౌరెడ్డిపేట, పాత్కపల్లి గ్రామాలకు చెందిన పలువురు నాయకులు శుక్రవారం బీఎస్పీలో చేరారు. దామోదర్, చాట్ల శ్రీలత, ఆశాద్రి, తిరుపతి తదితరులకు ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష కండువా కప్పి ఆహ్వానించారు. నాయకులు ఎండీ రియాజ్, సంపత్, సతీశ్, రాజేశ్, రజనీకాంత్ ఉన్నారు.

రామగుండం నుంచి పోటీచేసే అవకాశం కల్పించండి



వివేక్‌ను కలిసిన బద్రి దేవేందర్

పెద్దపల్లిరూరల్: రామగుండం అసెంబ్లీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశాన్ని కల్పించాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బద్రి దేవేందర్ కోరారు. బీజేపీ మేనిఫెస్టో, పబ్లిసిటీ కమిటీ చైర్మన్ వివేక్‌వెంకటస్వామిని కలిసి తనకు అవకాశం కల్పించేలా పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని విన్నవించినట్లు దేవేందర్ తెలిపారు. ఆయన వెంట నాయకుడు సయ్యద్ ఫయాజ్ ఉన్నారు.

ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ 17వ డివిజన్ ఏరియాలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కే అక్బర్ అలీ నాయకులతో కలిసి ఇంటింటా తిరుగుతూ గ్యారెంటీ పథకాల గురించి వివరించారు. డివిజన్ అధ్యక్షుడు కిషన్ నాయక్, కాలనీ పట్టణ అద్యక్షుడు రాజేశ్, సంపత్‌రెడ్డి, తిరుపతి, వీరారెడ్డి, రాజేశం, నరేశ్, మహేశ్, అనిత, శంకర్, సంతోష్ పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు



పార్టీ కండువా కప్పుతున్న సునీల్‌రెడ్డి

మంథని: నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన పలువురు శుక్రవారం బీజేపీలో చేరారు. మంథనిలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం మహాదేవపూర్ మండలం కన్నెపల్లి, రామగిరి మండలం సింగిరెడ్డిపల్లి, మల్హర్ మండలం రావులపల్లి, కాటారం మండలం దామెరకుంట, మంథని మండలం మల్లారం గ్రామాలకు చెందిన సుమారు 300 మంది పార్టీలో చేరారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి వీరికి కండువా కప్పి ఆహ్వానించారు.